# మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 143 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | మంగళవారం, 21 ఏప్రిల్ 2026 | పేజీలు : 4




ఘనంగా శ్రీ బసవేశ్వర జయంతి

3




## నా చివరి శ్వాస వరకు ఈ నేల కోసం..

# పనిచేస్తా..

- హైడ్రాను ఎత్తేస్తాం..
- పిల్లి శాపాలకు నేను భయపడ..
- జగిత్యాల సభలో కేసీఆర్

జగిత్యాల వేదికగా బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ అధికార పార్టీపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, పేదలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎండగడుతూ.. తనదైన శైలిలో కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. జీవన్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తూనే.. హైడ్రాపై సంచలన ప్రకటన చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను ఎత్తేస్తామని ప్రకటించారు. 'కేసీఆర్ చావాలని కొందరు శాపనార్థాలు పెడుతున్నారు. కానీ, మీరు వెయ్యి జన్మలెత్తినా నేను చావను. పిల్లి శాపాలకు నేను చస్తానా? నా చివరి శ్వాస ఉన్నంత వరకు ఈ నేల కోసమే పనిచేస్తాను" అంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు.

- ఉప్పలంచి నరేందర్, మన చౌరాస్తా



## నేషనల్ సెమినార్ పోస్టర్‌న ఆవిష్కరణ

**జనగామ, మన చౌరాస్తా :** హైదరాబాద్ నగరంలో ఈ నెల 23, 24వ తేదీల్లో నిర్వహించనున్న నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) ఎన్‌యూజె(I) జాతీయ సెమినార్ వాల్ పోస్టర్ ను జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ ఆవిష్కరించారు. జనగామ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం, వృత్తిపరమైన మెళకువలపై చర్చించేందుకు ఇలాంటి జాతీయ స్థాయి సదస్సులు దోహదపడతాయని అన్నారు. హైదరాబాద్‌లో జరగనున్న ఈ సెమినార్ విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల యూనియన్ (టీఎస్‌జేయూ) జనగామ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్, గౌరవ సలహాదారు చీల కిరణ్, కోశాధికారి కొన్నె ఉపేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తుంగ కౌశిక్ పాల్గొన్నారు.






## నా చివరి శ్వాస వరకు ఈ నేల కోసం..

# పనిచేస్తా..

- హైడ్రాను ఎత్తేస్తాం..
- పిల్లి శాపాలకు నేను భయపడ..
- జగిత్యాల సభలో కేసీఆర్

(ఉప్పలంచి నరేందర్, మన చౌరాస్తా)

జగిత్యాల వేదికగా బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ అధికార పార్టీపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, పేదలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎండగడుతూ.. తనదైన శైలిలో కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. జీవన్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తూనే.. హైడ్రాపై సంచలన ప్రకటన చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను ఎత్తేస్తామని ప్రకటించారు. 'కేసీఆర్ చావాలని కొందరు శాపనార్థాలు పెడుతున్నారు. కానీ, మీరు వెయ్యి జన్మలెత్తినా నేను చావను. పిల్లి శాపాలకు నేను చస్తానా? నా చివరి శ్వాస ఉన్నంత వరకు ఈ నేల కోసమే పనిచేస్తాను'' అంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో జీవన్ రెడ్డికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆ తర్వాత మాట్లాడిన కేసీఆర్ కాంగ్రెస్‌పై విమర్శలతో పాటు తెలంగాణ ఉద్యమ స్మృతులను గుర్తు చేసుకున్నారు. ''జీవన్‌రెడ్డితో నాకు 45 ఏళ్ల స్నేహం ఉంది. ఆయన కేవలం జగిత్యాల కోసం కాదు, రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్టీలోకి వచ్చారు. ఆయనను బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నాను. వచ్చే ఎన్నికల్లో గెలిచాక, ఆయనకు రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగిస్తాను. ఇది నా మాట.. కేసీఆర్ మాట ఇస్తే తప్పడు. జగిత్యాలను కార్యకర్తలు చూసుకోవాలని, తెలంగాణను నేను, జీవన్‌రెడ్డి చూసుకుంటాం'' అని కేసీఆర్ అన్నారు.



### రైతుబంధుకు రాంరాం..

కాంగ్రెస్ పాలనపై కేసీఆర్ నిప్పులు చెరిగారు. ''కాంగ్రెస్ వస్తే రైతుబంధుకు రాంరాం, దళితబంధుకు జై భీమ్ అంటారని ముందే చెప్పాను. ఇప్పుడు అదే జరుగుతోంది. ఒక్కసారి వేయాల్సిన రైతుబంధును విడతల వారీగా వేస్తూ రైతులను ఇబ్బంది పెడుతున్నారు. బీఆర్ఎస్ సభ వల్లే ఇవాళ రెండో విడత రైతు బంధు నిధులు విడుదల చేశారు. మూడో విడత వేయాలంటే మళ్లీ సభ పెట్టాలా'' అంటూ ఎద్దేవా చేశారు. యూరియా కోసం రైతులు పడిగాపులు పడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మి ప్రజలు మోసపోయారన్న బీఆర్ఎస్ చీఫ్.. మరోసారి ఆ తప్పు చేయొద్దు అని సూచించారు. వందకు వంద శాతం మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని, అభివృద్ధిని కొనసాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

### హైడ్రాను ఎత్తేస్తాం..

హైడ్రాపై కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదల ఇళ్లను కూల్చడానికే హైడ్రా తెచ్చారని ఆరోపించారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను ఎత్తేస్తామన్న ఆయన.. మొదటి సంతకం ఆ ఫైల్‌పైనే పెడతానని స్పష్టం చేశారు. మూసీ నది బాగుచేయాలంటే పదివేల ఇళ్లు కూల్చాలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ వల్ల అన్ని వర్గాల జీవితాలు ఆగమయ్యాయన్నారు. కాంగ్రెస్ పోవాలి.. బీఆర్ఎస్ రావాలి అంటూ పిలుపునిచ్చారు.








# పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

**జనగామ, మన చౌరాస్తా :** పాఠశాలల్లో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ పేర్కొన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి సంక్షేమ వారోత్సవాల నేపథ్యంలో మొదటి రోజున సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాల వంట గదులు, పరిసరాలు, పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, ఆహార నాణ్యతపై అవగాహన కింద సోమవారం జిల్లా కేంద్రంలో గల మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు విధానాన్ని కలెక్టర్ సమగ్రంగా తనిఖీ చేశారు. వంట విధానం, వంట తయారీ ప్రక్రియను పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న భోజనం శుభ్రంగా, రుచికరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. వంటకు ఉపయోగిస్తున్న పదార్థాల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సరుకులు నాణ్యతతో సరైన ప్రమాణాలతో ఉండాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాల్లో పారిశుద్ధ్యం పరిస్థితిని పర్యవేక్షించి, ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలని తెలిపారు. అలాగే తరగతి గదులను సందర్శించి, ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎస్ఏ 2 (SA2) పరీక్షల నిర్వహణను పర్యవేక్షించి, పరీక్షలు పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.



## ఘనంగా శ్రీబసవేశ్వర జయంతి

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి, బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మహాత్మా బసవేశ్వరుడు 12వ శతాబ్దంలో సమాజంలో ఉన్న కుల వ్యవస్థ, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వం, న్యాయం, ధర్మం వంటి విలువలను ప్రచారం చేసిన మహనీయుడు అని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. బసవేశ్వరుడి ఆశయాలను అనుసరించి సమాజంలో సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, కార్యదర్శులు, అధ్యక్షులు, తదితరులు ఆయన చిత్రపటానికి అంజలి ఘటించి, నివాళులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఎన్. ఎల్. నరసింహ రావు, ఏబీసీడీఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారుల విద్యా ప్రయాణానికి నాంది

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి మండలం ములుకనూర్ గ్రామంలోని మొదటి సెంటర్‌లో సోమవారం నాడు పోషణ పక్షం కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 5 సంవత్సరాల చిన్నారులకు అసెస్‌మెంట్ కార్డులను అందజేశారు. అలాగే పిల్లల విద్యా సిద్ధతపై అవగాహన కల్పిస్తూ అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ప్రమోద్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల పాల్గొని చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించి, చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. అధిక సంఖ్యలో చిన్నారులు, తల్లిదండ్రులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# 26న జనగామలో హిందూ సమ్మేళనం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్, ధర్మకంచ కాలనీ, గుండ్లగడ్డ కాలనీలకు చెందిన హిందువుల ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ హనుమాన్ గుడిలో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు కాలనీల హిందువులు కలిసి సమ్మేళన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సమాజ ఐక్యత, సంస్కృతి పరిరక్షణ, ధర్మ ప్రచారం వంటి అంశాలపై చర్చించారు. ఈ నెల 26వ తేదీ సాయంత్రం 5 గంటలకు జూబ్లీ ఫంక్షన్ హాల్‌లో హిందూ సమ్మేళనం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మూడు వార్డుల హిందువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు.

# ధర్మ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

## స్వామి చైతన్యానంద

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో హిందూ సమ్మేళనం కార్యక్రమం భక్తి, ఉత్సాహ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఆధ్యాత్మిక శోభాయాత్ర నిర్వహించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ఆధ్యాత్మిక గురువు అనంత నందా స్వామీజీ హాజరయ్యారు. హిందూ సమ్మేళనం ముల్కనూర్ శాఖ ఆధ్వర్యంలో స్వామీజీకి ఘన స్వాగతం పలికారు. పూర్ణకుంభంతో స్వాగతం, హారతులు, మంగళవాద్యాలతో ఆహ్వానిస్తూ భక్తులు స్వామీజీని సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో భాగంగా సీతారాముల జానపద గీతాలు, మహిళల కోలాటాలు, యువత పాల్గొన్న సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గ్రామంలో భారీ ఎత్తున నిర్వహించిన ర్యాలీలో భక్తులు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని "జై శ్రీరామ్" నినాదాలతో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని ప్రదర్శించారు.




ఈ సందర్భంగా స్వామీజీ ప్రసంగిస్తూ ధర్మాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కుటుంబంలోనే సనాతన సంప్రదాయాలు, నైతిక విలువలు పెంపొందించాలని, యువత ధర్మబద్ధమైన జీవన విధానాన్ని అనుసరించాలని సూచించారు. సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందించుకోవడం ద్వారా ధర్మ పరిరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. అలాగే సమాజ సేవ, దాతృత్వం, సహనంతో కూడిన జీవనం ద్వారా వ్యక్తిగతంగా మాత్రమే కాక సమాజానికి కూడా మేలు చేకూరుతుందని స్వామీజీ వివరించారు. తల్లిదండ్రులు పిల్లలకు మంచి విలువలు బోధించడం ద్వారా భవిష్యత్ తరాలను




సన్మార్గంలో నడిపించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మున్సిపల్ డ్రైవర్స్ యూనియన్ ఎన్నిక



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మున్సిపల్ డ్రైవర్స్ యూనియన్ ఎన్నిక సోమవారం జరిగింది. అధ్యక్షుడిగా మునిగే రవి, ప్రధాన కార్యదర్శిగా మసిరాజు, కోశాధికారిగా బుషపక ప్రేమ్‌ను ఎన్నుకున్నారు. అదేవిధంగా యూనియన్ గౌరవ అధ్యక్షుడిగి మల్లిగారి రాజును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రవి మాట్లాడుతూ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పదో తరగతి ఫలితాలతోనే ఇంటర్ సీటు

**హనుమకొండ, మన చౌరాస్తా :** హనుమకొండ కడిపికొండ పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసిం బైపిసిం అడ్మిషన్లకు నోటిఫికేషన్, పదో తరగతి మెరిట్ ఆధారంగా, దరఖాస్తు చివరి తేదీ 25 దేశవ్యాప్తంగా నాణ్యమైన విద్యకు చిరునామాగా నిలిచిన కేంద్రీయ విద్యాలయాలు మరోసారి విద్యార్థులకు మంచి అవకాశాన్ని అందిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వయం ప్రతిపత్తితో నడిచే ఈ పాఠశాలలు 1963లో సెంట్రల్ స్కూల్స్‌గా ప్రారంభమై, తరువాత కేంద్రీయ విద్యాలయాలుగా రూపాంతరం చెందాయి. మొదటగా ఆర్మీ సిబ్బంది పిల్లల కోసం ప్రారంభమైన ఈ విద్యాలయాలు, ప్రస్తుతం అన్ని కేంద్ర సంస్థల ఉద్యోగుల పిల్లలకు, అలాగే అర్హత ఉన్న ఇతర విద్యార్థులకు కూడా అందుబాటులో ఉన్నాయి.

మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక





పెద్దిలో స్పెషల్ సాంగ్ కోసం

# సంయుక్త మీనన్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'పెద్ది'. ఈ సినిమా అనౌన్స్ చేసినప్పటి నుండి దీనిపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. తాజాగా ఈ సినిమా గురించి ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో ఒక ప్రత్యేక గీతం కోసం 'గోల్డెన్ లెగ' సంయుక్త మీనన్‌ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. రామ్ చరణ్ సినిమాల్లో పాటలు, ముఖ్యంగా మాస్ సాంగ్స్ ఏ రేంజ్‌లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. 'పెద్ది' కోసం ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అదిరిపోయే ట్యూన్ సిద్ధం చేశారని సమాచారం. ఈ మాస్ నంబర్‌లో రామ్ చరణ్ సరసన సంయుక్త నమీన్ ఆడిపాడనుందనే వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అయ్యింది. సంయుక్త తొలిసారిగా అఖండ 2 లో బాలయ్య సరసన జాజికాయ అనే స్పెషల్ సాంగ్ లో నటించి మెప్పించింది. ఇప్పడు మరోసారి స్పెషల్ సాంగ్‌లో మెగా హీరోతో స్క్రీన్ షేర్ చేసుకోవడం విశేషం. అయితే ఈ స్పెషల్ సాంగ్ లో చరణ్ సరసన మానస వారణాసి, మృణాల్ ఠాకూర్, పూజాహెగ్డే వంటి భామల పేర్లు వినిపించాయి కానీ చివరికి సంయుక్తకు డైరెక్టర్ బుచ్చిబాబు గ్రీన్ సిగ్నల్ ఇసినట్టు తెలుస్తోంది. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా 'పెద్ది' రూపొందుతోంది. ఇందులో రామ్ చరణ్ మునుపెన్నడూ లేని విధంగా ఒక కొత్త లుక్‌లో కనిపించబోతున్నారు. ఇప్పటికే జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఇప్పుడు సంయుక్త మీనన్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలవనుంది. ఈ స్పెషల్ సాంగ్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని, బాక్సాఫీస్ వద్ద రికార్డులు తిరగరాయడం ఖాయమని ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**